


# లోపం

ఏయర్వ రమణారావు

"చూసిన ప్రతి పిల్లా నచ్చలేదంటే ఎలారా?" "ముప్ఫయ్యేళ్ళు వెళ్ళికొస్తున్నాయి. ఎవరొస్తారింక మా పిల్లన్నే నీకేమని?"

"నచ్చడాని కంతెక్కడ? చూస్తున్నకొద్దీ సవాలక్ష ఎంక్వైర్లు వస్తాయి. ఎక్కడికో అక్కడికి సరిపెట్టుకోక పోతే, ఏ ప్రపంచంలో మగాళ్ళందరికీ పెళ్ళిళ్ళు అవుతున్నాయి?"

"ఫలానా వాళ్ళబ్బాయికి ఏ పిల్లనూ చూసినా నచ్చటంలేదనే ముద్ర పడిపోయింది ఇప్పటికే. ఇంక ఏ ఆడపిల్ల తండ్రిమాత్రం గుమ్మం ఎక్కుతాడూ?"

"అయినా నచ్చటమంటూ నీ ఒక్కడికేనా? అవతల వాళ్ళకి నచ్చక్కర్లేదా ఏం? తీరా నీకు నచ్చాక, ఆ పిల్ల 'నా కా కుర్రాడు నచ్చలేదు పొమ్మం'టే అక్కడ క్కుదుర్తుంది రోగం."

"ఇంతకీ నువ్వేం నవమన్మథుడివనుకుంటున్నావా? రంభా, వూర్వశీ దిగొస్తారని కలలు కంటున్నావా?"

"లక్షణమైన పిల్లల్ని చూస్తూ 'నచ్చలే'దని చెప్పడానికి నీకెలా ఉన్నా, 'మావాడికి నచ్చలేద'ని చెప్పడానికి సిగ్గేస్తున్నాం మధ్యన్నేమావూ."

ఇలా మావాళ్ళు ప్రతి ఒక్కరూ, ఒక్కో ప్రశ్నతో ఒక్కో మాటతో, సణుగుతూనే ఉన్నా, ఏ అమ్మాయినన్నా చూసినా సంపూర్ణంగా నచ్చిందని, మనసుకు నచ్చచెప్పుకోలేకపోతున్నాను. అసలు 'నచ్చటం' అంటే నిర్వచనం నచ్చినత్తర్వాతగానీ తెలీదని, వీళ్ళందరికీ నచ్చచెప్పట మెలాగో బోధపడ్డం లేదు.

# అందంచిందే, శుభ్రమైన నల్లని జుట్టుకు అవసరం- కెఎమ్‌పి కొబ్బరినూనె ఇచ్చే సంరక్షణ.

కెఎమ్‌పి కొబ్బరినూనెలో ప్రకృతిలోగల విశిష్టత ఉంది. వెండిలా తెల్లని ప్రతి నూనె చుక్కాగూడా మీ జుట్టుని కుదుళ్ళనుంచి కొనలదాకా పెంపొందిస్తుంది. శీతాకాలంలో చుండ్రును దూరంచేస్తుంది; వేసవిలో, చర్మాన్నీ, జుట్టునూ ఎండనుంచీ, వేడినుంచీ కాపాడుతుంది. దాంతో యిక మీ జుట్టు శుభ్రంగా, తీరుగా, దువ్వుకోడానికి వీలుగా ఉంటుంది. రోజంతా.

"కెఎమ్‌పి. నేను అచ్చంగా సొంతంగా కోరుకునేది."
కె. ఆర్. విజయ




maa KMP 6 TEL A


నే నింత వరకూ చూసిన అమ్మాయిల్లో అంద మైన వాళ్ళు లేకపోలేదు.

కాని, అంద మొక్కటే ప్రధానమైన విషయం కాదు గదా?

అసలు చెప్పాలొస్తే, 'పెళ్ళాడానికి' ఏ ఒక్కటీ ప్రధానమైన విషయంగా తీసుకోకూడదని నా అభిప్రాయం.

ఆ మధ్యన్చూసిన ఒక అమ్మాయి అన్ని విధాలా బాగుందనిపించింది. కాని, ఆ అమ్మాయి వయసు పదిహేడేళ్ళ న్చెప్పినప్పుడు, అంత మరీ లేత్తగా ఎదగని అమ్మాయినీ, వయస్సులో పదమూడేళ్ళు తేడా ఉన్న అమ్మాయినీ చేసుకోడానికి మతరామూ మన సంగీకరించలేదు!

మరో అమ్మాయి స్నాతక పర్వాలే దన్పించింది. తీరా, వివరాలు విచారించేసర్కి, ఆ అమ్మాయికి ఇంచుమించు నా వయస్సే ఉందనీ, అయిదేళ్ళ నుంచీ ఉద్యోగం చేస్తూందనీన్నూ తెలిసింది. అంత ఓవర్ మెచూర్డ్ అమ్మాయినీ, స్వయం పోషక శక్తి గలిగి ఉన్న అమ్మాయినీ చేసుకున్నట్టయినా, సమాంతర రేఖల్లాంటి అభిప్రాయాలతో జీవించాల్సొస్తుందేమోగాననీ అంగీకరించ లేకపోయాను!

ఇంకో అమ్మాయి స్నాతక, పెద్దగా పరిగణనలోకి రాని రెండు మూడు లోపాలున్నా సరిపెట్టుకోవచ్చనీ అంగీకారం తెల్పడానికి సిద్ధపడిన క్షణంలో, 'మా అమ్మాయికి పాటలేవన్నా వచ్చా?' అని మానాన్నగారో అడిగిన ప్రశ్నకి, 'అదేవిటో చిన్నప్పట్నుంచీ దానికి సంగీతమంటే పడదండీ' ఏ అటునేవు నుంచి వచ్చిన సమాధానం విన్నాక, 'అలాంటమ్మాయి న్చేసుకోడానికి చస్తే ఇష్టపళ్ళేద మనసు. కాకపోతే ఏమిటండీ? 'గోంగూర పచ్చ డిష్టం లేదంటే, చెయ్యడం రాదంటే అమ్మంతా నోరు కట్టుకుని పడుండొచ్చు గానీ, పాటంటే చెవులుకోసు కొనక్కర్లేదు గానీ వినపడ్తే చాలు చెవులు మూసుకునే అమ్మాయి న్చేసుకుని ఎలా జీవితం వెళ్ళబుచ్చడమూ?

చాలా బావుంటుందని ఎవరో చెప్తే, వెళ్ళి చూసిన అమ్మాయి నిజంగా అప్సరసలా ఉంది! కాని, పొట్ట చించితే అక్షరమ్ముక్క లేదు! పరిమళం లేని, ఇవ్వలేని, అందమైన ఆ గడ్డి పువ్వుని మెడక్కట్టుకోడానికి ఎన్ని విధాలాలోచించినా, అంగీకరించలేక పోయాను.

బి. ఎ. చదువుకున్న అమ్మాయిని చివి వెళ్తే, వెతికితే రవ్వంత మెరుపు ఆ అమ్మాయి శరీరం మొత్తంలో కనపళ్ళేదు! ఆ అమ్మాయికి ఎదుటి వాళ్ళు సరిగ్గా కనబడతారో లేదో నిర్ధారించి చెప్ప డానికి వీలు లేనంతగా ఆమె కళ్ళకి సోడా మట్టంతలేసి కళ్ళద్దాలు! మనసుకెట్లా నచ్చచెప్పుకోను చెప్పండీ!

అలా

చూసిన ప్రతీ అమ్మాయిలోనూ, ఏదో ఒక లోపం కొట్టొచ్చినట్టు కనపడ్తూ ఉంటే, నచ్చిన్దని మనసు నెలా మోసపుచ్చుకోటమూ?

అసలు నచ్చటం ఎవళ్ళకీ? నాకా? నన్ను ప్రశ్న లడుగుతున్న వాళ్ళకా?

నాకే అయితే, నా మానాన్న న్నెందుకొదిలి కూడదూ? వాళ్ళెందుకూ మధ్యలో వేలుపెట్టటమూ?

పైగా 'మా అమ్మాయి న్చేసుకోమనడానికి

ఎవరూ ముందుకు రారే' మ్మి జెదిరిపోవాలి.

ఏభయ్యేళ్ళ ముసలాళ్ళకూడా పిల్లల్ని చూపించే ఈ దేశంలోనా ముందుకు రాపోటం?

రారంటే

రాకపోతే మునిగిపోయిందేమిటి?

పెళ్ళి కాదు.

కాపోతే వచ్చిన నష్టమేమిటి?

పెళ్ళి చేసుకోకుండా బ్రతకలేనా ఏం?

పెళ్ళి చేసుకోదానికేదని అప్పటికి ఆ మోజులో సరి పెట్టుకుని పెళ్ళి చేసుకున్న తర్వాత,కనపడూ వచ్చే లోపాలన్నిటినీ తెలుసుకుంటూ జీవితాల్ని దుర్భరం చేసుకున్న వాళ్ళెంతమంది లేరూ?

అలాంటి వాళ్ళ నిచూస్తూ కూడా అలాంటి జీవితాన్నే ఎంచుకోడం ఎంతవరకూ వివేకం? అంతకన్నా పెళ్ళి చేసుకోకుండా మన మానాన మనం బ్రతకడం ఉత్తమం కాదూ?

ఈ నా వాదం కొంతమందికి 'పెతండం'గానూ, మరి కొంత మందికి 'బ్రం తిరుగుడు' గానూ అనిపించొచ్చు.

ఎవరు ఎన్నుకున్నా, నా మతం నాది. నా వాదంలో నా కర్థం కనిపిస్తోంది. నా అభిప్రాయా ల్నావి. ఒకళ్ళ అభిప్రాయాలకి నే నెందుకు తల ఒగ్గాలి?

అయినా, నేనేం పెళ్ళి చేసుకోనన్నం లేదే.

నాకు నచ్చిన అమ్మాయి దొరకా లంటున్నాను. దొరకలేదనుకోండి.

మీరంటున్న నష్టం ఏదో నేనెకదా అనుభవించేది!

అందువల్ల మీరు నష్టపోయేదేం లేదు కదా? అక్కడితో మా వాళ్ళు నా పెళ్ళి గురించి ప్రస్తావించటం మానేశారు.

బహుశా, నా కీ జన్మలో మరి పెళ్ళి కాదనే నిశ్చయానికొచ్చేడా వచ్చేసుండొచ్చు!

కానీ, నా కన్ని విధాలా నచ్చిన అమ్మాయి తప్పకుండా తారసపడుతుందనే దృఢమైన నమ్మకం మాత్రం నా కుంది!

అందుకే నా అన్వేషణ మానలేదు!

రోజులు గడుస్తున్నాయి. అప్పుడప్పుడు చూస్తూనే ఉన్నాను అమ్మాయిల్ని. కుదర్తంలా.

ఆ రోజు ఆఫీసునుంచి వొచ్చేసరికి గుమ్మంలో ఎదురయ్యాడు విస్సు మామయ్య.

"రారా, అల్లుడూ, నీ గురించే చూస్తున్నాను" అన్నాడు నవ్వుతూ.

"ఎప్పుడు, మామయ్యా, రావటం?" అన్నాను.

"చాలా సేపయింది. నువ్వొస్తే నీ చెవి నో ముక్కవేసి ప్రయాణమవుదామనే చూస్తున్నాను" అన్నాడు లేస్తూ.

"ఏమిటి, మామయ్యా, అంత వేగం వెళ్ళి పోయేవాడి వెందు కొచ్చా వసలూ?"

"అచ్చెబుదామనే కదరా ఇంతసేపు కూర్చుందీమా. మా వూళ్ళో బెస్టైన పిల్లనుచూశాను నీకోసం. చూస్తే నువ్వొదలవనుకో" అన్నాడు.

నా పెళ్ళి గురించి మా వాళ్ళు పడుత కష్టు విన్నుకోలేదన్న మాటని అనుకుంటూ "మన పటిగ త్తెల్సుగా" అన్నా నవ్వుతూ.

## బాలలు

మా పేరిట ఉత్సవాలు
జరుపుకొనే ధీరులు
గతంలోన మాలాగే
చిరునవ్వుల బాలలు !

— ఎల్లోరా

"నీ క్కావలసిన లక్షణాలన్నీ ఉన్నాయిరా, శిఖండీ. వచ్చి చూడు నీకే తెలుస్తుంది."

"సరే, రెండు మూడు రోజుల తర్వాత బయల్దే రొస్తాను" అన్నాను.

"అన్ని ఏర్పాట్లూ చేసి నీ గురించి చూస్తూ కూర్చుంటారు సుమా" అన్నాడు వెళ్తూ.

పెళ్ళిసంబంధం గురించి కాకపోయినా, ధవళేశ్వరం వెళ్ళడమంటేమట్టుకు నాకు గొప్పసరదా. ఆయనకట్టు పక్కనే ఉన్న అందమైన బంగళా ముందు తోటలో వెదురు బద్దలతో అతి సామాన్యంగా, అత్యంత సుందరంగా తీర్చిదిద్దబడిన లాన్స్‌లో కూర్చుని గోదావరి మీదంచొచ్చే గాలి ప్రాణాన్ని హాయిగా తాకుతూ ఉంటే, ఎంత రాత్రయిందీ తెలీకుండా సీతారావుడిగారితో కబుర్లు చెప్పుకుంటూ, ప్రపంచంలో ఉన్న అద్భుత సౌందర్యాల గురించి ఆయన చెప్తూంటే మైమరచి వింటూ గడిపే అతి అందమైన కాలం గురించి పరుగెత్తుకెళ్ళడ మంటే మరీ సరదా.

మామయ్య కొత్తగ నచ్చిన్నాది గురించి, మామయ్య చూపిస్తానన్న అమ్మాయి గురించి కాదు గానీ, సీతారావుడిగారితో గడపడం గురించి ఆ రోజు మధ్యాహ్నం బస్సుకి బయల్దేరాను ధవళేశ్వరం.

ఉదయం నుంచీ ఆఫీసు పనిలో అలసటగా ఉండేమో, కిటికీ ప్రక్కనే కూర్చోటంతో, మొహాన్ని తాకే చల్లటి గాలికి నిద్దుర కమ్ముకొచ్చేసింది.

తెలివొచ్చేసరికి రాజమండ్రి దగ్గర పడుతోంది.

రాజమండ్రీలో దిగి కాఫీ తాగేక్కాని ధవళేశ్వరం వెళ్ళే ప్రయత్నం చెయ్యకూడదనుకుంటున్నానో లేదో రాజమండ్రి రావటమూ, స్టేండ్‌లో బస్సాగటమూ జరిగిపోయేయి. దిగి, జనాన్ని తోసు కుంటూ కాఫీ కని బయల్దేరిన నా కాళ్ళు నాలుగడుగు లేసి ఆగిపోయేయి. కళ్ళు రెప్పవెయ్యటం మర్చి పోయేయి.

అంతమంది జనంలో ఒంటరిగా మూలకి ఒదిగి, తల దించుకుని మువ్వగా, అజంతా శిల్పంలా, అత్యంత మనోహరంగా నుంచున్న ఒక అమ్మాయి నిచూశాను. కాఫీ తాగుదామనుకున్న మాటగానీ, తాగా లన్న యోచనగానీ, పదిమందీ చూస్తున్నారన్న విచక్షణగానీ, తలెత్తి ఆ అమ్మాయి తీక్షణంగా చూస్తుందేమో నన్న సంకోచంగానీ, ఆ అమ్మాయినే తప్ప ఇంకేవీ చూడకుండా కొన్ని క్షణాలా నిలబడిపోయిన నన్ను ఏమీ చెయ్యలేకపోయాయి.

"మండపేట పొయ్యేకా రేటు పొచ్చేదయ్యా" అంటూ ఎవరో ఆసామీ పొనకంలో పుడకలా అడ్డొచ్చేంతవరకూ ఈ ప్రపంచంలో పడ్డాం.

అంత మురిపెంగా చేసిందా అద్భుత సౌందర్యం!

అడ్డొచ్చినవాడికి అడ్డంగా తలవూపి ఎదురుగా ఉన్న హోటల్లోకి దూరేదన్న మాటేగానీ, కళ్ళూ, మనసూ, సర్వస్వమూ ఆ అమ్మాయి నుంచున్న చోటొదిలి రాలేదు!

చెప్పిన పది నిముషాలక్కానీ కాఫీ తీసుకురాని సర్వర్ మీద చెడ్డ చిరాకేసింది.

అంత వేడి కాఫీ అర నిముషంలో గొంతులో పోసుకుని అదరాబాదరాగా పరుగెత్తుకొచ్చాన్నే, ఆ చోటులో ఆ అమ్మాయి లేదు!

అంత అద్భుత సౌందర్యాన్ని ఏ బస్సు ఎత్తుకు పోయిందోనని, స్టేండులో ఉన్న బస్సులన్నీ గాలించి చూసినా, ఆ అమ్మాయి కనపళ్ళేదు!

తిరిగి తిరిగి, అంత అపురూప సౌందర్యం అయిదు నిముషాలు నుంచోడంతో పునీతమయిన ఆ చోటుకొచ్చి నుంచున్నాను.



నా ఎదురుగా ధవళేశ్వరం వెళ్ళే దాకు తొందర పడుతూన్న బస్సు నుంచుంది. తప్పదు కదా!

బయల్దేరబోతూన్న బస్సులోకి ఎక్కేను ఆ చోటు నుంచి చూపు మరల్చకుండా!

ఇంకా నా కళ్ళకి ఆ అమ్మాయి అక్కడ నిల్చున్నట్లే ఉంది!

బయల్దేరి వెళ్తున్న బస్సులోంచి కనపడేంత వరకూ ఆ చోటునే చూస్తున్నాను.

ఎక్కడకన్నా వెళ్ళుంటే తిరిగొచ్చి ఆ అమ్మాయి ఆ చోటులో నుంచుంటుందేమోనన్న ఆశ!

ఒకవేళ వచ్చుంటే, నడుస్తున్న బస్సులోంచి కిందకు దూకేవాణ్ణే!

ఈ బస్సులో కాకపోతే మరో బస్సులో వెళ్ళొచ్చు.

అంతసేపూ ఆ అమ్మాయి మళ్ళా నుంచునే భాగ్యం ఎక్కణ్ణుంచొస్తుందీ?

బస్సు వేగం అందుకోడంతో ఆమె నిల్చున్న చోటు కనుమరుగయిపోయింది.

కాని, ఆ అమ్మాయి రూపం నా కళ్ళల్లోంచి మరుగై పోలేదు!

ఆమె మీంచి ఆలోచనల్ని మనసు మళ్ళించుకో లేక పోతూంది!

"కారంతా ఖాళీగా ఉంటే నుంచునే ఉంటారేం, సార్."

కండక్టరు అదిలింపుగ్గాని అదుపులోకి రాలేక పోయాను.

వచ్చి కూర్చుందామని సీటుకోసం వెనక్కి తిరిగిన నాకు వెనక, కిటికీ పక్క సీట్లో కిటికీలోంచి వెనక్కి పరుగెత్తే రోడ్డుని చూస్తూ కూర్చున్న ఇందాకటి అమ్మాయి కనిపించేసరికి ఉద్వేగంతో ఒంట్లో ప్రతి అణువూ తడబడింది!

ఆ తడబాటుతోనే ఖాళీగా ఉన్న ఆమె వెనక సీట్లో కూర్చున్నాను.

ముందు సీట్లో కూర్చుంటే వెనకనున్న ఆమె అసలు కనబడదు.

వెనగ్గా కూర్చుంటే కనీసం వెనక భాగం, అప్పుడప్పుడు ప్రక్కకు తిరిగినప్పుడల్లా అందమైన ఆమె చెంపల మెరుపులూ కనిపిస్తాయి నాకు!

ఇదే బస్సులో ఆమె కూడా ప్రయాణించడం చాలా ఆశ్చర్యంగా ఉంది!

కనీసం వెనక కూర్చునైనా, అంత సౌందర్యంతో కలిసి ప్రయాణం చేయడం ఒక వరంగా ఉంది!

నా వెనక, నేనెక్కిన బస్సులోనే ఆమెని పెట్టుకుని ఇందాకట్లా బస్సులోంచి ఆమె నుంచునే చోటుని చూస్తూ, ఆ చోట్లో ఆమె నూహించుకుంటూ పడ్డ యాతన తల్చుకుంటే నవ్వొస్తూంది! కాకతాళీయంగా జరిగిన ఈ అద్భుత సంఘటన కలిగించిన ఆశ్చర్యంలోంచి, అవ్యక్తానందంలోంచి తేరుకోడానికి కొంతసేపు పట్టింది.

బరువయిన జడని ముందుకేసుకోడానికి ఆమె ముందుకు వంగినప్పుడు అంత బారయిన జడ ఒకింతకీ రాక ఆమె అవస్థ పడుతున్నప్పుడూ, తీరా వచ్చాక ఆ జడ జారబడ్డానికి సీటు కుదుర్చిన ఇనపచట్రంలోంచి జారి పూర్తిగా వెనక్కి జారి బరువుగా నా మోకాళ్ళ మీద పడ్డప్పుడూ, ఆ జడనీ తీసుకునే ప్రయత్నంలో ఆమె పూర్తిగా వెనక్కి తిరిగినప్పుడూ, ఆ అందమైన మొహం కనపడ్డ ఆ క్షణంలో అరక్షణం సోగకళ్ళ చివర్నుంచి ఆమె నన్ను చూసినప్పుడూ గడిచిపోయిన మధుర క్షణాలు కునుకును పట్టి వూపేశాయి.

నా మోకాళ్ళ మీద కుప్పగా పడ్డ అందమైన జడని లాగేసుకుంటున్నప్పుడు పట్టడక్కుండా నా ప్రాణాన్ని నిర్దాక్షిణ్యంగా తీసుకుంటున్నంత బాధ కలిగింది!

అంత ముచ్చటైన వరం ఇమ్మన్నే నడిగానా?

ఇచ్చిన్తర్వాత్తీసుకోడం ఏమంత ధర్మంగా ఉందీ?

ఒక్క అరగంటేనా ఉంచితే ఆమె సొమ్మేం పోయేనా?

ధవళేశ్వరం వచ్చేస్తుందంటే మళ్ళీ దిగులు మొదలయింది.

ఈమధ్యలో చెడిపోయి బస్సాగిపోకూడదూ కాస్సేపు.

ఆమె ఎంత దూరం వెళ్తుందో?

ఆమెతోపాటు ఆమె వెళ్ళినంత దూరం వెళ్తేనో?

ఇందాకట్లాంటి వరం ఏదన్నా అయాచితంగా లభించవొస్తుందా?


ఉత్తమ విద్యాబోధన

ఒక అపూర్వమైన సువర్ణావకాశము!

అది మీకు ఇప్పుడు మరియు ఎల్లప్పుడు లభించగలదు!!

వయో పరిమితి లేదు! కాలేజి హాజరు కానక్కరలేదు!!

మిక్కిలి తక్కువ రుసుము!!! పోస్టుద్వారా ప్రశస్తమైన బోధన!!!!

ఉత్తమ ఫలితము

RECOGNISED & AFFILIATED BY I.A.E., I.B.A.M., A.I.C.A. & COM. UNIVERSITY

1. M.B.A., M.B.M., A.M.I.B.M., B.L., L.L.B., B.Ed., DIPLOMA IN LAW (Degree Holders are eligible)
2. MYSORE B.A., B.COM. & M.A. (No Previous School/College study required)
3. UTKAL M.A., OSMANIA B.A., (P.U.C/INTER Passed are allowed)
4. COM. UNIVERSITY INTER, D.COM., B.COM., B.COM (Hons), M.COM. (S.S.L.C/S.S.C/H.S.C/P.U.C/INTER/ Pre-degree/engineering diploma passed/ failed are allowed)
5. HOMEOPATHY 6. ACCOUNTANCY
7. KARNATAK PUC & ANDHRA MATRIC
8. S.V., M.A.

విదేశాలలో కూడ సేవ చేయుచున్న ఒకే ఒక సంస్థ!

గ్యారంటీ సర్టిఫికెటు జారీ చేయబడును. ఇంకను వివరములకు దయచేసి ఎం.ఒ. ద్వారా రు. 2/- పంపండి.

SRI MURUGAN TUTORIALS

(ESTD : 21.3.1952 GOVT. REGD NO : 3072)

H.O.: RISHIVANDIYAM-606205; REGIONAL OFFICE: 107A, ARCOT RD., MADRAS-24

BRANCHES: CEYLON, MALAYSIA, S.AFRICA, INDONESIA, MAURITIUS & S.ANDAMAN

నా ఆలోచనల్లో నే నుండగానే ధవళేశ్వరం వచ్చి కూర్చుంది!

రాగానే ఆ అమ్మాయి లేచేటంతలో 'తనూ ఈ ఊరేనన్న మాట' అనుకుంటూ ఆమెతో పాటు దిగేను. నా వంక దయగా ఒక్క చూపన్నా చూడకుండా నా ప్రాణాన్ని నిర్దాక్షిణ్యంగా వదిలేసెళ్ళి పోతున్న ఆమె వంక చూస్తూ నిలబడిపోయేను కొన్ని క్షణాలు.

'పెళ్ళి' పేరుతో ఎంతమంది అమ్మాయిల్ని చూశానా, ఈ అమ్మాయి పాడుతున్నప్పుడు కలిగిన భావోద్వేగంగానీ, ఇంత అందమైన అనుభూతిగానీ ఏ పెళ్ళి అమ్మాయి నవ్వినప్పుడూ నిస్సందేహంగా కలగలేదు!

మధురమైన తియ్యటి పదార్థం తిన్న తర్వాత ఆ తియ్యదనం నోటిని పట్టుకుని కొంతసేపటి వరకూ ఎలా వదలదో, చూసిన సౌందర్యం అత్యంత అద్భుతమయిన దయితే కొన్ని రోజుల వరకూ అందువల్ల కలిగిన అనుభవం మనసుని పట్టి, అలానే వదలదు.!

ఇంతగా గుండెన్నిండా అల్లుకుపోయిన ఈ అమ్మాయి జీవితాన్ని కూడా పెనవేసుకుంటే, బ్రతకటంలో ఎంత అర్థవంతమైన సౌందర్యం కనిపిస్తుందో!

కానీ, ఎలా సంభవిస్తుం దంత మహత్తరమైన సంఘటనా?

నిన్న మామయ్య చూపిస్తానన్న అమ్మాయి ఈ అమ్మాయే అయితే?...

అర్థంలేని ఆలోచనలతో నడుపుకుంటూ మామయ్య ఇల్లు చేరి బ్రీఫ్ పడేసి, మొహం కడుక్కుని కాఫీ త్రాగి, సీతారావుడిగారింటికి బయల్దేరాను.

• • •

రాత్రి చాలా సేపటివరకూ సీతారావుడిగారితో కబుర్లతో గడపడం మూలాన బారెడు పొద్దెక్కిం దాకా తెలివి రాలేదు.

తెలివొచ్చాగ్గానీ గుర్తు రాలేదు సీతారావుడు గారు పొద్దున్నే రమ్మన్నారనీ, వస్తే గోదావరిపాయ లంకల్లోకి వెళ్దామన్నారనీనూ.

చప్పున లేచి తయారయి బయలుదేరుతూ ఉంటే, మామయ్య అడ్డొచ్చి, "వేగం వస్తావా? సాయంకాలం పెళ్ళివారింటికెళ్ళాలి—" అన్నాడు.

'ఇదో తతంగం ఉంది కదూ' అనుకుని, "సాయంకాలం కదూ, మామయ్యా అలాగే వేగం వచ్చేస్తాన్లే" అని బయటపడ్డాను. నే వెళ్ళేసరికి, ఆయన స్నానం చేస్తున్నారంటే, ముందు గదిలో కూర్చున్నాను ఏదో మేగజైన్ చూస్తూ. ఇంతలో లోపల్నుంచి 'రామ నీ సమాన మెవరురా' అన్న కీర్తన శ్రావ్యమైన ఎత్తుగడతో మొదలై రాను రాను రమ్య రీతుల్లో సాగి, చక్కటి స్వరమేళనతో ముగిసింది.

ఆ పాటలో గడిచిన పదిహేన్నిముషాలా కాలంలో అనుభవించిన గొప్ప క్షణాలు!

మొదట్లో టేప్‌రికార్డనుకున్నాను. మరుక్షణంలో ఎవరో లోపల్నుంచి పాడుతున్నారనే గ్రహించాను.

అంత గొప్ప కంఠం ఎవర్దో ఒకసారి చూడాలని పించేంత [illegible]ంగా ఉంది!

ఇంతలో "వచ్చారా" అంటూ సీతారావుడు గారు వచ్చి కూర్చుంటూ, "ఇవాళ లాంచీ బ్రేక్‌డౌనయిందని కబురొచ్చిందండీ— కేంపు కేన్సిలు" అంటూ, ఆయన వెంటే వచ్చిన కాఫీ కప్పు అందించారు.

"పోన్లెండి, హాయిగా ఇక్కడే కాలక్షేపం చెయ్యొచ్చు" అన్నాను కాఫీ తాగుతూ.

ఇంతలో గుమ్మం దగ్గిర మువ్వల చప్పుడవటంతో శబ్దం వచ్చినవేపు చూసేసరికి, నా కళ్ళన్నే నే నమ్మలేనంతగా తెర తొలగించుకుని, ఆ క్రితం రోజు బస్సులో చూసిన అమ్మాయి ప్రత్యక్షమయింది.

"ఏమమ్మా, పాఠం అయిపోయిందా" అంటూ సీతారావుడుగారడిగినదానికి, "అయిందండి. తర్వాతండీ, ఆ సంధ్య నిన్నాకు చూపించిన కాగితాల్ తీసుకుని రాజమండ్రి వెళ్ళానండీ—" అంది ఆ అమ్మాయి.

"ఆఁ ఆఁ... ఈ సంధ్యచెప్పావే ఫోన్లో ఆ హెడ్ క్లర్క్ సుబ్బారావుగారికి—డబ్బు ఇచ్చి లేదూ?"

"ఇచ్చేసేనండి. పన్నెండు వేలొచ్చాయి. ఈ డబ్బు బ్యాంకులో వేసిపెట్టమంది అమ్మ" అంటూ ఓ కవరు ఇచ్చింది.

"ఇవాళ ఆదివారం గదా, రేపేద్దామంటే" అన్నా రాయన కవ రందుకుంటూ.

"వస్తానండీ మరి."

"మంచిదమ్మా."

ఆ అమ్మాయి వెళ్ళిపోయింది.

ఉట్టినే వెళిపోతే బావుండును.

'ఆ సంధ్య నిన్న బస్సులో చూసినట్టుందే' అన్నట్టు నా వంకో చూపు చూసి మరీ వెళ్ళిపోయింది!

ఆ చూపు దూసుకెళ్ళి గుండెలో మరుగునపడ బోతున్న ఆమె జ్ఞాపకాల్ని కెలికింది!

ఆమె వెళ్ళిపోయినా, ఆ హఠాత్సంఘటనన్నుంచి తేరుకోలేక, మౌనంగా కూర్చున్న నన్ను చూసి, "ఏమిటండీ మాటా మంతీ లేకుండా కూర్చున్నారూ? లాంచి ట్రిప్పు కేన్సిలయిందనేనా? చెప్పండి మరో లాంచీలో వెళ్దాం" అన్నారు సీతారావుడుగారు నా మౌనాన్ని మరోలా అర్థం చేసుకుని.


"అబ్బే, అదేం కాదండీ"

"ఇందాకట్లా లోపల్నుంచి కీర్తన పాడిందీ...." నన్ను పూర్తిగా అడగనీకుండానే. "ఇప్పుడెళ్ళిందే ఆ అమ్మాయే పాడింది. ఆ అమ్మాయికి సంగీతం చెప్తూంది లెండి. సంగీతమంటే గుర్తొచ్చింది. రాత్రే చెప్దామనుకున్నాను. క్రిందటిసారి ఇక్కడికొచ్చినప్పుడుగా మెహిదీ హసన్ గురించి చెప్పాను గుర్తుందీ? ఈ మధ్య వచ్చాయి మద్రాసునించి టేపులు. వింటారా?" అనడిగారు ఆయన ధోరణిలో ఆయన.

"దానికేముందు నా గోడు ఒకటి వినాలి మీరు" అన్నా నవ్వుతూ.

"చెప్పండి. పదండి బయట తోటలో కూర్చుందాము" అన్నారాయన్లేస్తూ. గోదావరినించి అలలు అలలుగా తేలి వచ్చే గాలి తోటలో ప్రతి కొమ్మనీ రెమ్మనీ ఊగిస్తూ వుంటే. పైగా అతి కొద్ది దూరంలో అమర్చిన టేప్ రికార్డర్లోంచి అతి తక్కువ స్థాయిలో మెహిదీ హసన్ మధురంగా ఆలపిస్తూంటే, అందంగానూ, ఆహ్లాదంగానూ ఉన్న ఆ వాతావరణంలో కూర్చుని, నా గుండెలో అత్యంత లోతుగా నిండిపోయిన ఆ అద్భుత సౌందర్యరాశి గురించి ఆలోచించటమే ఎంత హాయిగా ఉందీ!

"ఇప్పుడు చెప్పండి" అంటూ వచ్చి కూర్చుని, సిగరెట్టు ముట్టించారు సీతారావుడుగారు. "పెళ్ళి చేసుకోడం గురించి నా అభిప్రాయాలూ, నాకు నచ్చిన అమ్మాయి గురించిన అన్వేషణలో నేను పడ్డ తిప్పలూ, ఒకింతకీ నాకే అమ్మాయీ నచ్చకపోవడం



పట్ల మా వాళ్ళ పణుగుళ్ళూ, నో అమ్మాయి నవ్వు దానికి నాక్కావలసిన లక్షణాలుగా, అన్నీ ఏకరువు పెట్టినతర్వాత, రాజమండ్రి బస్టేండ్లో ఆ అమ్మాయి కనపడిందగ్గిర్నుంచీ ఆమెపట్ల నేను పొందిన అనుభూతీ, నాకు ఏర్పడ్డ అనురాగమూ, ఆమె ఇష్టపడితే ఆమెతో జీవితం పంచుకోవాలన్నే నేర్పరుచుకున్న దృఢమైన నిశ్చయమూ, మనసు విప్పి, సంకోచం విడిచి చెప్పి, చివరగా. "ఆ అమ్మాయిని నా భార్యగా పొందగలిగే గొప్ప వరానికి మీ చేయూత చాలా అవసరం" అని ముగించి ఆయనవేపు చూశాను.

సీతారావుడుగారు ఆలోచన్లో పడ్డారని ఆయన సిగరెట్టు కాల్చే తీరులో తెలుస్తూంది.

"అపరిచితురాలైన నో అమ్మాయి అందంగా ఉన్నంతమాత్రాన, ఇష్టాయిష్టాలగా కులగోత్రాలగా, పరిస్థితులగా విచారించకుండా, ఆలోచించకుండా, విలక్షణమైన నిశ్చయాల కొచ్చిడం మర్యాదస్తులపని కాదనేనా ఆలోచిస్తున్నారనా?" అడిగాను.

"అదేం కాదుగానీ, ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకోడానికి వాళ్ళ వాళ్ళ అభిప్రాయం మాట తర్వాత ఆలోచించొచ్చుగాని—" అని ఆగేరు మళ్ళీ సిగరెట్టు ముట్టించడానికి ఆయన చెప్పేదేమిటో వినాలని నా ఆత్రత కనిపెట్టినట్టున్నారాయన.

"వాళ్ళిష్టపడ్తే, మీవాళ్ళిష్టపడప్పోయినా, ఏ పరిస్థితులలోనన్నా, ఎదిరించి, ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకునే సాహసం ఉంది కదా మీకూ?" అడిగారు.

"బహుశా మా వాళ్ళిష్టపడకపోవడమంటూ ఉండదు ఈ అమ్మాయిని వాళ్ళు చూస్తే. కులం వేరయితేనే వాళ్ళాలోచిస్తారు. అభ్యంతరం పెట్టినా పెట్టొచ్చు. కులాలమీదా మతాలమీదా నాకు విశ్వాసం లేదని మీకు తెలుసు కదా. మీ జీవితాన్నే పెంచుకోడానికి, ఆ మేరకు నేనెంత సాహసమన్నా చేయగలను" అన్నాను.

"ఈ—ముందు ఆ అమ్మాయి తాలూకువాళ్ల పడగనీయండి. ఇప్పుడే కబురు పెడ్తాను. వాళ్లతో ఈ విషయం ప్రస్తావించేటప్పుడు మీరుండక పోడమే మంచిది" అన్నారాయన.

"మరివాళ మా మావయ్య చూపిస్తానన్న సంబంధం. . ." చూడుంటారా మానమంటారా? అన్న ప్రశ్న మింగేసి ఆయన వంక చూశాను.

"ఏర్పాట్లన్నీ చేసుకుంటారు కదా. వస్తానన్నప్పి వెళ్లకపోడం మర్యాదగా వుండదు. వెళ్లి చూసి రండి. మీ నిశ్చయం మీకుండనే ఉందిగా. ఆ అమ్మాయి కూడా మీ అభిప్రాయాల కనుగుణంగా మట్లుకు, ఈ విషయం తేలేంతవరకూ, వ్యతిరేకంగా మాత్రం ఏ నిర్ణయమూ అప్పటికప్పుడే చెప్పకండి" అన్నారాయన.

సెలవు గ్రహించి. "వస్తానండీ". అంటూ. లేచాను.

"ఆ తతంగం అయిపోయిన వెంటనే రండి మీగురించచ్చూస్తూ ఉంటాను" అన్నా రాయనా లేస్తూ.

గుండె బరువు దింపుకున్న తేలికదనంతో మామయ్యగారింటివేపు నడిచాను.

* * *

మామయ్య చూపించిన అమ్మాయి బాగానేవుంది.



మాతృత్వం

ఫోటో— మధు

కాని, అప్పటికే మనస్సులో నో నిశ్చితమైన అభిప్రాయం ఉండటంవల్లనేమో, ఆ అమ్మాయిలో చెప్పుకోదగ్గ గొప్ప విశేషం కనిపించలేదు. నిర్ణయం చెప్పకంలో సీతారావుడుగారు చేసిన సూచన గుర్తుంది.

"ఏమంటావురా?" బెంచిమీటికి రాగానే విస్సు మామయ్య అడిగినదానికి, "ఆలోచిద్దాంలే మామయ్యా" అనిసమాధానంగా అనేసి, వాళ్ళ నాదిరి సీతారావుడిగారింటికి బయలుదేరాను ఆత్రతగా.

నా గురించే చూస్తున్నట్టు కూర్చున్నా రాయన వాక్కూర తోటలో నే వాళ్ళరికి.

"ఎలా ఉందమ్మాయి?" అడిగారు నన్ను చూడగానే.

"పర్వాలేదు" అన్నాను కూర్చుంటూ.

"సత్తిరాజు వారమ్మాయి నేనెరుగుదును. ఆ అమ్మాయికేం—లక్షణమైన పిల్ల. కాని, మరి మీ కళ్ళకి ఏ పిల్లా అందంగా కనపడదులెండి" అన్నారు నవ్వుతూ.

మౌనంగా నేనూ నవ్వి పూరుకున్నాను.

"కబురంపగానే వచ్చారండి ఆ అమ్మాయి తల్లి గారూ, తండ్రి లేడుకొండి. నాలుగు సంవత్సరాల క్రితమే కాలం చేశాడాయన. మా స్నేహితుడు. ముందు సంప్రదాయాల్ని పట్టుకుని వేళ్ళాడినా చివర కొప్పుకుం దావిడ. వెంటనే ఆ అమ్మాయికూడా కబురెట్టగానే వచ్చింది. ఆ అమ్మాయిని కూడా అడిగేను—" ఆగేరాయన సిగరెట్టు వెలిగించుకోడానికని. ఆయన మాటల్లో అర్థంకాని విషయమేదో నిగూఢంగా ఉందన్న విషయం స్పష్టమవుతోంది. కాని, విన బోతగా అడగడ మెలా?

"ఆ అమ్మాయి కూడా మిమ్మల్ని గుర్తుంచుకుందండోయ్. ముందు తను కూడా ఒప్పుకోలేదు. ఆరోజు బస్సులో మీ ప్రవర్తన గురించి చెప్పాకేనండి." నవ్వుతూ మళ్ళీ ఆగేరు. నేనేం మాట్లాడలా.

"క్షణం క్షణంకీ మారిపోతున్న కాలమాన పరిస్థితులూ, మూఢ సాంప్రదాయాలు మారకపోవడం వల్ల వచ్చే అనర్థాలనీ, అవి ఎందరి నిర్భాగ్యులో పడి జీవితాలెలా నాశనమవుతున్నాయో వివరించి వివరంగా బోధపరిచినవారట అయిష్టంగాని చూడండం దా అమ్మాయి."

"చెప్పేప్పేవాళ్ళా, ఆయన నిష్టపడ్డ విషయాలే అడుగుతున్నా రేమి..." ఆత్రతగా అన్నాను.

"ఆ అమ్మాయి నిష్టపడ్డం కాదండీ. ఆ అమ్మాయి పరిస్థితిని సంపూర్ణంగా, మంచి ఆలోచనమునుగానీ, తర్వాత గానీ లేకుండా ఇష్టపడటం గురించి."

"మీరు చెప్పే విషయం నా కర్థంగావటం లేదు."

సీతారావుడుగారు కొద్ది క్షణాలు మాట్లాడలేదు. సిగరెట్టు వెలిగించుకున్న తర్వాత "నేను చెప్పేది శ్రద్ధగా వినాలి మీరు. తొందర్లో గానీ, ఆవేశంలోగానీ నిర్ణయం చెయ్యకూడదు. తాపీగా ఆలోచించి ఒక్కమాట స్థిరమైన నిర్ణయం చేసుకోవాలి. ఒకసారి నిర్ణయం తీసుకున్న తర్వాత దానికి ఎలాంటి పరిస్థితుల్లోనూ కానీండి తిరగకూడదు" అన్నారాయన గంభీరంగా. అలా ఏమైనా అయన్ని చూస్తూ నేను.

"...రి" అన్నాను, ఇంత ఉపోద్ఘాతం వెనక నున్న అసలు విషయం అర్థంగాక.

"ఆ అమ్మాయికిప్పుడు ఇరవై అయిదేళ్ళు. నేనీ ఊళ్ళొచ్చినప్పట్నుంచీ ఆ అమ్మాయి నెరుగుదును. వాళ్ళ నాన్నగారు మా డిపార్టుమెంటులోనే పని చేసేవారు. నాలుగు సంవత్సరాల క్రితం అర్థాంతరంగా చనిపోయా రాయన. అప్పటికా అమ్మాయి బి. ఏ. పేసయి సంగీతంలో డిప్లొమా తీసుకుంది. ఆయన పోయిన సంవత్సరంలో పెళ్ళి చేసెయ్యాలని వాళ్ళ వాళ్ళ దొరికిన సంబంధాలు వెతికి, వాళ్ళ బంధువుల అబ్బాయికే ఇచ్చి ఆ సంవత్సరంలోనే పెళ్ళి చేశారు." కాఫీలు రావడంతో అక్కడికి ఆగి, "కాఫీ తీసుకోండి" అన్నారు.

నా పరిస్థితి నాకే తెలియని అగమ్యగోచర స్థితిలో కాఫీ త్రాగటం పూర్తి చేసేను.

"ఆ కుర్రాడు కూడా చాలా బుద్ధిమంతుడు. కాకినాడ వాళ్ళది. పెళ్ళయ్యేనాటికి మూడు సంవత్సరాలయి ఎల్లైసీలో పనిచేస్తున్నాడు. పెళ్ళయిన వారం రోజులకి అతనికి హైదరాబాద్ ట్రాన్స్‌ఫరయింది. ఇల్లన్నా చూసుకునొచ్చి తీసుకెళ్తా

ఒప్పుకొన్నాను కదా (రాలేను.'' ఆగే రాయుడు.

అంత చిన్నటి వాతావరణంలోనూ నా మొహం మీద చిరుచెమటలు కమ్ముకొచ్చాయి! అగ్గిపుల్ల వెలుగులో సీతారాముడుగారి మొహం చాలా గంభీరంగా ఉంది.

''ఆ నిముషం హడావుడిలో బస్సు క్రిందపడి ఘోరంగా చనిపోయాడు! అక్కడితో ఆ పిల్ల బ్రతుకు బండ అయిపోయింది. పైగా సంస్కారవంతురాలైన పిల్ల గనుక వచ్చిన కష్టాన్ని గుండెలో దిగమింగి, చావలేక బ్రతికున్న ఆ ముసలి తల్లికి అండగా నిలబడి ఎందుకూ పనికిరాని, అర్థంపర్థంలేని బ్రతుకు ఈడ్చుకొస్తోంది.''

నాకు మతి పోయినంత పనయింది!

ఆమె కన్నీటి గాథను విన్న ఆగడానికి, ఆ కొద్ది పరిచయానికే గుండె బరువుకి గండి పడింది.

''ఆమె పరిస్థితికి సానుభూతి చూపటం వినహా ఆమె జీవితంలో ఏర్పడ్డ లోటు ఎలా పూర్తి చెయ్యడమన్న విషయం బోధపడక, ఏం చేస్తే అది ఈ సత్సంప్రదాయానికి విరుద్ధమవుతుందో నన్న భయంతోనూ, ఈ సాహసం ఎవరు చేస్తారన్న శంకతోనూ మార్గం తోచక నేనూ సతమతమవుతున్నాను. మీరొచ్చారు కనుక, మీ దగ్గరుండే మనుష్యుల్లో ఆమె జీవిత సమస్య పరిష్కారమవుతుందేమోనన్న చిన్న ఆశతోనూ ఈ ప్రయత్నమంతాను. కాని ముందే చెప్పానుగదా. తొందర పడకండి. బాగా ఆలోచించకగానీ ఏ నిర్ణయమూ చెప్పకండి. చెప్పిన తర్వాత వెనక్కి తీసుకోకండి. అందువల్ల ఏదో సాఫీగా సాగిపోయే ఆమె జీవితంలో తీవ్ర పర్యవసానాలేర్పడే ప్రమాదముంది.'' ముగించి సిగరెట్టు వెలిగించుకున్నారాయన.

''రాజమండ్రీ బస్టాండ్లో ఆ అమ్మాయిని చూసినప్పుడే ఎలాంటి పర్యవసానా లెదురయినా, అలాంటి అమ్మాయిని భార్యగా చేసుకోవాలనే నిశ్చయించుకున్నాను. ఆ అమ్మాయినే భార్యగా చేసుకోగలిగే అదృష్టం కాళ్ళముందు కొచ్చి కూచున్నప్పుడు చేసుకున్న నిశ్చయాన్ని మార్చుకునే పిరికివాణ్ణి కాలేను.....'' ఆవేశంగా సాగిపోయే నా ధోరణి కడ్డొచ్చి. ''అదిగో ఆ ఆవేశమే వద్దన్నది. ఆవేశంలో తీసుకున్న ఏ నిర్ణయమూ నిలకడగా ఉండదని నా అభిప్రాయాల్లో ఒకటి'' అన్నారు సీతారాముడుగారు.

''ఆవేశంలో కాదండీ—ఆలోచించి తీసుకున్న నిర్ణయమే చెప్తున్నాను.''

''ఆ అమ్మాయి కొద్ది రోజులు భర్తతో కాపురం చేసి ఉన్నాది.''

''కాపురం చెయ్యటం కళంక మనుకోవ్లేను.''

''అడుగేసే ముందు మరోసారి ఆలోచించటం మంచిది కదా.''

''వేశ్చానప్పుడే నేను. వేసిన తర్వాత ఆలోచించే ప్రసక్తి కూడా మంచిది కాదు.''

''సరే, మీ ఇష్టం.''

''కాని ఒక విషయం—''

''చెప్పండి.''

''మావాళ్ళ సంగతి తెల్సు కదా మీకు. ముందుగా చెప్పొద్దనుకోండి. నానా రభస చేస్తారు. అందువల్ల నా నిర్ణయం మారదు గానీ, పెళ్ళి చేసుకున్న తర్వాత తెలిస్తే. . .''

''అప్పుడు మాత్రం రగడ చెయ్యరనా?''

''చేసినా దాని స్వరూపం మరోలా ఉంటుంది.''

''ఏదయినా కొన్నాళ్ళు తప్పవు మీకు తిప్పలు.''

''ఈ సంఘం ఎదగనంత కాలం, ఎలాంటి మార్పు కయినా తప్పవు. వస్తాయి కదాని చెరచి మార్పు కోరకపోవడం సంఘానికి ద్రోహం చెయ్యడమే అవుతుంది.''

''మంచిదండీ. ఒక మంచి పని చెయ్యడంలో నాకూ భాగం ఇచ్చినందుకు సంతోషంగా ఉంది.''

''నేను సెలవు ఎక్స్‌టెండ్ చేస్తాను. రిజి స్ట్రారాఫీసులో మీరు దగ్గరుండి మా పెళ్ళి జరిపించి ఆశీర్వదించాలి.''

''మంచీ చెడ్డా చూసుకోకుండానే...'' అన్నా రాయన్నవ్వుతూ.

''మంచి ముహూర్తం చూసేకదా ఆ అమ్మాయి పెళ్ళి చేశారు. ఆమె కా ఆపద రాకుండా ఆ మంచి ఏమన్నా అడ్డు పడిందా? మనం అనుకోడంలోనే ఉన్నాయి మంచీ చెడ్డా తప్ప వేరే ఎక్కడో ఉండవని నా అభిప్రాయం, నమ్మకమూనూ.''

''అలాగే చేద్దాం. పదండి, వాళ్ళింటికెళ్ళి ఈ విషయం చెప్పి, తయారవమందాం మరి'' అన్నా రాయ న్లేస్తూ.

ఆ ప్రయత్నంలో నడుస్తున్న మమ్మల్ని తాకి మృదువుగా పరామర్శిస్తోంది గోదావరి మీదించి తేలి వస్తున్న చల్లటి గాలి.

* * * *

కల్యాణితో గుమ్మం ఎక్కుతూన్న న్నెదుర్కో డానికి మా ఇంటి పెద్దరికపుమీదే పంచాయితీ సిద్ధంగా ఉంది!

సిద్ధంగా వుంటుందీ, ధైర్యంగా ఉండమని కల్యాణికి దార్లోనే చెప్పాను. ఎలాంటి పంచాయితీ కైనా ఎదుర్కోడానికి సర్వసన్నద్ధుణ్ణే అయే కల్యాణి

సౌరభం

ఫోటో— పి. ఎస్ వెంకట్రామన్ (ట్రిచి—2)



చేయి పట్టుకుని గుమ్మం ఎక్కిన నాకు ఎదురుగా, నాన్నగారూ, అమ్మా, అక్కయ్య లిద్దరూ, మేనత్తా, ఈ వ్యూహం అంతా పన్నిన విస్సు మామయ్యా, పెళ్లడానికి సిద్ధంగా ఉన్న బాంబుల్లా మూస్తూ కూర్చున్నారు!

''మేమంతా చచ్చామనుకునేకదా మొగుడు చచ్చి మూల కూచుందాన్ని పెళ్ళి చేసుకున్నావు. అంత తెగతెంపులు చేసుకున్నవాడివి మళ్ళీ ఏ మొహం పెట్టుకుని ఈ గుమ్మంలో కొచ్చావురా?'' విస్ఫోటం ప్రారంభించింది సన్నటి రాగంతో.

''ఆ కేడు తరాలూ, ఈ కేడు తరాలూ ఎంచితే మచ్చలేని కుటుంబానికి ఎలాంటి ప్రతిష్ఠ తీసు కొచ్చావురా?'' మేనత్తగా రందుకుంది.

''బుద్ధిమంతుడివి—మా బ్రతుకులి కే మాటా రాకుండా ఊడేరుస్తా వనుకున్నాంరా, బాబూ. అంత తలవంపుల పన్జేసుకొస్తా వనుకోలేదు, నాయనా'' అమ్మ.

''ఏరాదు తల వంచుకుంటే వాడికేమే. వాడూ, వాడి పక్క న్నిలబ్బున్నదీ తలెత్తుకునే తెగించారుగదా! పెద్దక్క ఎగస న్రోసింది నిప్పుని.

నేనేం మాట్లాళ్ళేదు.

పర్యవసానం ఇలా తెగిద్దని కల్యాణికి ముందే చెప్పాను.

''అదంతా సరే కానల్కుడూ, ఏ అమ్మాయి నూసినా—సవాలక్ష లోపాలెంచేవాడివి గదా, ఈ అమ్మాయిలో ఏ లోపమూ లేదనేనా పెళ్ళి చేసుకున్నీ?''

విస్సు మామయ్య తీసేడు బాణం.

''నాకేం కనిపించలేదు, మామయ్యా. అందుకే గదా నేను చేసుకున్నీ'' అన్నాను.

''ప్రపంచాని కంతటికీ కనిపిస్తూన్న లోపం కనిపించలేనంతగా నీ కళ్ళు పొగర్లు కమ్మేయున్న మాట.''

ఈ బాణం సూటిగా వచ్చి నా వ్యక్తిత్వానికి తగల్డంతో గుండె స్ఫురిసుంది! తమాయించు కున్నాను.

రెచ్చిపోతే జరిగేది యుద్ధమే.

పైగా మా నాన్నగా రొక్కమాట అన్లేదు.

ఏం చెయ్యటమా అన్న సందిగ్ధావస్థలో ఉన్నారన్న విషయం అర్థమవుతోంది. ఈ పరిస్థితిని వివేకంగా ఎదుర్కోట మొక్కటే మార్గం అని అనిపించి, ''మీకనిపించే ఆ లోపం ఏమిటి, మామయ్యా?'' అని తాపీగానే అడిగాను.

''ఆడదానికి జన్మతః వచ్చే వరం నుదుటి మీదించి తీసెయ్యడంకన్నా వేరే లోపం ఏం కావాలి?''

విస్సు మామయ్యేకాదు, మార్పు సహించలేని ఈ సంఘంలో ఏ మనిషయినా ఇదే ప్రశ్న అడుగుతాడని నాకు తెలుసు.

''కళ్యాణి న్నేను పెళ్ళి చేసుకోవాలని నిశ్చయించు కున్న క్షణంలోనే, మీ రనుకున్న లోపం పోయింది ఆమెకి.''

తాపీగానే సమాధానం చెప్పి, కల్యాణి న్తీసుకుని లోపలకు నడిచిన మమ్మల్ని ఎవరూ అడ్డలేదు, నోరెళ్ళబెట్టి చూడ్డం తప్ప!

అడ్డితే పర్యవసానమేమిటో వాళ్లకి బాగా తెల్సు!

*